# అలరించిన రాంలీలా వేడుకలు



యైటింక్లయిన్ కాలనీ : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

- ఘనంగా విజయ దశమి సంబురాలు

జ్యోతినగర్, అక్టోబర్ 24: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం సోమవారం రాత్రి టౌన్‌షిప్‌లోని జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ లలితా కళా ప్రాంగణంలో నిర్వహించి వేడుకలు అలరించాయి. ఉద్యోగులు కుటుంబసమేతంగా వేడుకలకు హాజరయ్యారు. ఎన్టీపీసీ సీజీఎం కేదార్ రంజన్‌పాండు సతీసమేతంగా ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేయగా రాంలీలా, రావణ దహన వేడుకలు ప్రారంభమయ్యాయి. రావణుడి వేషధారణతో ఏర్పాటు చేసిన భారీ కటౌట్‌కు సీజీఎం దహనం చేశారు. అనంతరం సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీకంగా నిలిస్తున్న సింధు యక్షగాన నృత్య నాటిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. రామలక్ష్మణులు, హన్మంతుడు, రావణుడి వేషధారణతో అలరించిన ఈ నృత్య నాటిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం భారీఎత్తున రంగులు విరజిమ్మే పటకాలు కాల్చారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎంలు ఏకే దేశాయ్, అనిల్‌కుమార్, ఠాగూర్, ఏజీఎం హెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీంపాషా, మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కనకయ్య, జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు సింగరాయ్, కార్యదర్శి రాజనర్సయ్య, తదితరులు ఉన్నారు.

**రామగుండంలో....**

రామగుండం పట్టణంలోని డీ టైప్ మైదానంలో బీఆర్ఎస్ నాయకుడు కౌశిహరి ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమం ఘనంగా జరిగింది. అందకుముందు 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశికలత హరి జమ్మిచెట్టుకు పూజలు చేశారు. ఇక్కడ మండపం నిర్వాహకులు లగిశెట్టి రవికుమార్, జెన్‌కో విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు జహంగీర్, భూమయ్య, నరసింహులు, శ్రీకాంత్, కృష్ణమూర్తి, రాజు, శంకర్, నాయకులు కుక్క గంగాప్రసాద్, మద్దికుంట శంకర్, కౌశిక భరత్, రాములుగౌడ్, బోనగిరి కుమార్, పందుల రవి ఉన్నారు.

**కాలనీలో అంబరాన్నంటిన సంబురాలు**

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 24 : పట్టణంలో దసరా సంబురాలు అంబరాన్నంటాయి. శ్రీవేంకటేశ్వరాలయం, షాపింగ్ కాంప్లెక్స్, వరసిద్ధి వినాయక మండపం, జయశంకర్‌నగర్, మహత్మాగాంధీనగర్, ఓసీపీ1 రోడ్డు, పోతన కాలనీలో నిర్వహించిన వేడుకల్లో పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్, ఆర్జీ-2 డీజీఎం (ఎ) ఎర్రన్న పాల్గొని శమీ పూజ నిర్వహించారు. ఆనంతరం వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాంలీలా కార్యక్రమంలో పాల్గొని రావణాసురుని కటౌట్‌ను దహనం చేశారు. వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కండెం సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుర్తింపు సంఘం డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలి శ్రీనివాస్, చెరుకు ప్రభాకర్ రెడ్డి, వైకే ఫౌండేషన్ సభ్యులు బెల్లంకొండ విజేందర్‌రెడ్డి, పాశం ఓదెలుయాదవ్, వేణుగోపాల్, వెంకటేష్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కమిషనరేట్‌లో ఆయుధ, వాహన పూజ**

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 24: విజయదశమి సందర్భంగా రామగుండం పోలీసు కమిషనరేట్‌లో సీపీ రెమా రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆయుధ పూజ, వాహనపూజలు నిర్వహించారు. దుర్గామాత్ర చిత్రపటం వద్ద ఆయుధాలు పెట్టి పూజించారు. విజయదశమి అందరికి విజయాలు ఇవ్వాలని సీపీ ఆకాంక్షించారు. ఇక్కడ గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్‌ఏసీపీ మల్లికార్జున్, సీఐలు ప్రమోద్‌రావు, చంద్రశేఖర్,వేణుగోపాల్, ప్రసాద్‌రావు, అశోక్, ఆర్‌ఐలు దామోదర్, మల్లేశం, విష్ణుప్రసాద్, రామగుండం కమిషనరేట్ పోలీసు సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, ఎస్ఐ, ఆర్ఎస్ఐలు ఉన్నారు.


జ్యోతినగర్ : దహనమవుతున్న రావణాసురుడి కటౌట్



జ్యోతినగర్ : కళాకారుల నాటక ప్రదర్శన

# సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలి

- మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్


అమ్మవారిని మొక్కుకుంటున్న ఎమ్మెల్యే చందర్

కోల్‌సిటీ, అక్టోబర్ 24: జగన్మాత... దుర్గాదేవి ఆశీస్సులు నియోజక వర్గ ప్రజలపై ఉండాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు విజయం సిద్ధించి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. విజయ దశమి పురస్కరించుకొని గోదావరిఖని జవహర్ నగర్ శ్రీ జయ దుర్గాదేవి ఆలయంలో సోమవారం ప్రత్యేకంగా చండీ హోమం చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు, ఎమ్మెల్యే చందర్ పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని దుర్గాదేవిని వేడుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో శమీ పూజలు పూజలు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, భవానీ దీక్షాపరులు పాల్గొన్నారు.

**వైభవంగా దుర్గామాత శోభాయత్ర**

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. గోదావరిఖని నగరంలోని జయదుర్గాదేవి ఆలయంతోపాటు పలు చోట్ల ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో భవాని దీక్షాపరులు, భక్తులు పూజలు చేశారు. మంగళవారం ఆయా మండపాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పూజా సామగ్రి వేలం వేశారు. అనంతరం శోభాయాత్రగా గోదావరికి తీసుకవెళ్లి నిమజ్జనం చేశారు. కాగా, శోభాయాత్రలో అకాడ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చివరి రోజున ఆయా మండపాల్లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కోదండ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మధుసూదనచార్యుల మంత్రోచ్ఛారణలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు.


ప్రమాదంలో గాయపడిన మహిళ ను దవాఖానకు తరలిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, అక్టోబర్ 24: మానవత్వానికి మారుపేరుగా, ఆపత్కాలంలో ఆదుకొని తనకు తానే సాటి అని మరోసారి నిరూపించారు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్. సోమవారం గోదావరిఖని పట్టణంలోని రాజేశ్ థియేటర్ సమీపంలో ప్రమాదంలో గాయపడి రోడ్డుపై పడిన ఓ మహిళను ఎమ్మెల్యే తన కారులో ఆస్పత్రికి తరలించారు. ఫోన్ ద్వారా మహిళ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మానవత్వం చాటిన ఎమ్మెల్యేను ప్రజలంతా అభినందించారు.

**అంత్యక్రియలకు ఆర్థిక సాయం**

గోదావరిఖని 41వ డివిజన్ పేద కుటుంబానికి చెందిన సొన్నాయిల నారాయణ మృతి చెందగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజయమ్మ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో రూ.5వేలు, మరో రూ.2వేలు 40 డివిజన్ నాయకులు చల్ల రవీందర్ రెడ్డి నారాయణ భార్య వజ్రమ్మకు అందజేశారు. నియోజక వర్గంలోని ప్రజలకు ఏ కష్టం తాము ముందుండి వారిని కాపాడుకుంటామని, నియోజక వర్గంలోని పేద వారికి సహాయ సహకారాలు అందించేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇక్కడ కెక్కర్ల సతీశ్, రమేశ్, భాను, శ్రీను, సంతోష్, జలీల్, మణికంఠ, సిద్ధార్థ్ తదితరులున్నారు.

## ఎన్టీపీసీలో అకాడ ప్రదర్శన


అకాడ ప్రదర్శన ఇస్తున్న కంది వెంకటేశ్

జ్యోతినగర్, అక్టోబర్ 24: విజయదశమిని పురస్కరించుకొని సోమవారం రాత్రి ఎన్టీపీసీ పట్టణంలో శ్రీ హన్‌మాన్ అకాడమీ ప్రదర్శన ఘనంగా జరిగింది. కత్తిసాము, కర్రసాము, డాలు మంటలతో చేసే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. స్థానిక అన్నపూర్ణకాలనీ నుంచి ప్రారంభమైన అకాడ ప్రదర్శన మేడిపల్లి సెంటర్ వరకు కొనసాగింది. ప్రదర్శన విన్యాసాలను పట్టణ వాసులు ఆసక్తిగా తిలకించారు. కంది రాజయ్య స్మారకార్థం ఆయన కుమారుడు శ్రీ హనుమాన్ అకాడ కార్యనిర్వహకులు కంది నాగరాజు మాస్టర్‌గా చేపట్టిన అకాడ ప్రదర్శనలో మున్సిపల్ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, అకాడ సభ్యులు కంది చంద్రయ్య, కంది వెంకటేశ్, కంది సాగర్, ముత్యాల సాయిరాం, కీర్తన్, శ్రీనివాస్, విశ్వభారతి పాఠశాల విద్యార్థులు ఉన్నారు.

## 'ఖని'లో ఉన్ని దుస్తుల బజార్ ప్రారంభం

కోల్‌సిటీ, అక్టోబర్ 24: గోదావరిఖని టీబీజీకేఎస్ కార్యాలయం సమీపంలో ఉన్ని దుస్తుల విక్రయ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై దుకాణాలను ప్రారంభించారు. నేపాల్, టిబెటిన్ దేశస్థులు ప్రతి ఏటా ఇక్కడకు వచ్చి ఉన్ని దుస్తులు విక్రయిస్తుంటారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తానిపర్తి గోపాల్ రావు, మాదాసు రామ్మూర్తి, దయానంద్ గాంధీ, టిబెటియన్లు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు పూజలు


దుర్గామాత మండపంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ పులేందర్, నాయకులు

కోల్‌సిటీ, అక్టోబర్ 24: ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టోకు ఆదరణ లభించి.. రానునన ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సిద్ధించాలని.. రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ మళ్లీ రావాలని ఆకాంక్షిసూ 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులెందర్ వేడుకున్నారు. జయ దుర్గాదేవి సన్నిధిలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను అమ్మవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టోలోని పథకాలపై అవగాహన కల్పించారు. నాయకులు నంది నగేష్, కేపీ కుమార్, పల్లె ప్రభాకర్, గొట్టెపల్లి దుర్గా ప్రసాద్, మైస రమేష్, రాజయ్య, కొండ సురేష్, జక్కుల ప్రేమ్‌కుమార్, ఎండీ మున్వర్, మల్లిక్, మేకల శ్రీనివాస్, పల్లె సారయ్య, గాజుల బాలకృష్ణ, గుడిసె గణేష్, గాజుల శంకర్, కొమ్ము ప్రసాద్, ప్రణీత్, పల్లె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.